క్లుప్తంగా

పాఠశాల సందర్శన



సూచనలిస్తున్న నోడల్ అధికారి సమ్మయ్య

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి ప్రభుత్వపాఠశాలలో తొలిమెట్టు పనితీరును మండల నోడల్ అధికారి వీరసమ్మయ్య సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల్లో భాషా, గణిత సామర్థ్యం పెంపొందించడానికి ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధన, అభ్యసన పద్ధతులను పరిశీలించారు. విద్యార్థుల చేత వర్క్‌బుక్ చేయించే పద్ధతులను ఉపాధ్యాయులతో సమీక్షించారు. అనంతరం సూచనలు, సలహాలు చేశారు. ఆర్పి తాళ్లతిరుపతి, హెచ్‌ఎం వేణుమాధవ్, టీచర్లు నాగరాజు, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, విజయేందర్, పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న శంకర్

గన్నేరువరం: తహసీల్దార్‌గా మామిడాల భిక్షపతి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మానకొండూర్ బీజేపీ నియోజకవర్గ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సొల్లు అజయ్‌వర్మ, మచ్చ బాలరాజు, మునిగంటి సత్తయ్య, కాంతల స్వామిరెడ్డి, మచ్చ మురళీకృష్ణ, బోయిని అభిషేక్, కొంకటి అనిల్, కనుకయ్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏమిచ్చి మీ 'రుణం తీర్చుకోను'



తిమ్మాపూర్: రెండుసార్లు భారీ మెజార్టీతో నా.. పాటకు పట్టంకట్టి ఆశీర్వదించిన మీకు ఏమిచ్చి రుణం తీర్చుకోను అంటూ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సీఎం కేసీఆర్‌కు, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయానికి భారీసంఖ్యలో తరలివచ్చి రసమయికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే సతీశ్‌కు సన్మానం



చిగురుమామిడి: మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు హుస్నాబాద్ ఎమ్మెల్యేవొడితెల సతీష్ కుమార్‌ను హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితెల సతీష్‌కుమార్ పేరు ఖరారు కావడంతో ఆనందం వ్యక్తంచేశారు.

గడప గడపకూ కాంగ్రెస్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లిలో సోమవారం పల్లెపల్లెకు ప్రవీణన్న, గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరిగారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆయనవెంట డీసీసీ ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయకులు ఇనుగాల కిష్టారెడ్డి ఆయాగ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండుమోటర్‌సైకిళ్లు ఢీ

- ఒకరికి తీవ్రగాయాలు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం శివారులో సోమవారం రాత్రి రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలైనట్లు బ్లూకోల్ట్స్ సిబ్బంది తెలిపారు. మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన చాంద్‌పాషా బైక్‌పై వెళ్తుండగా ఎరడపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి బైక్‌పై కేశవపట్నం వస్తుండగా శివారు ప్రాంతంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చాంద్‌పాషాకు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో దెబ్బతిన్న వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

చల్లంగా చూడు నాగమ్మ



హారతి ఇస్తున్న మహిళలు



మానకొండూరులో పుట్టవద్ద పాలుపోస్తున్న మహిళలు



ఆలయంలో భక్తుల పూజలు

మానకొండూర్/రామడుగు/శంకరపట్నం/తిమ్మాపూర్: హుజూరాబాద్, మానకొండూరు, చొప్పదండి నియోజకవర్గాల్లో సోమవారం నాగుల పంచమి సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు ఉదయాన్నే గ్రామ సమీపాల్లోని పుట్టల వద్దకు వెళ్లి, పసుపు, కుంకుమ, పాలు పోసి మొక్కుకున్నారు. రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంకరపట్నం మండలకేంద్రంలోని మొలంగూర్ శివాలయంలో మహిళలు శ్రావణ సోమవారం సందర్భంగా పూజలు నిర్వహించారు. తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టకు పాలు పోసి, పూలు, చీరలతో అలంకరించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



రామడుగు: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్‌లో నాగుల పంచమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



తిమ్మాపూర్: పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

ఓటుహక్కు వినియోగంపై 5కే రన్

హుజూరాబాద్/చొప్పదండి/తిమ్మాపూర్: హుజూరాబాద్, మానకొండూరు, చొప్పదండి నియోజకవర్గాల్లో సోమవారం ఓటుహక్కుపై రెవెన్యూ అధికారులు 5కే రన్ నిర్వహించారు. ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు బ్యానర్‌లతో ర్యాలీ తీశారు. హుజూరాబాద్‌లో అంబేడ్కర్ చౌరస్తా నుంచి జమ్మికుంట, వరంగల్ రోడ్డు ప్రధాన కూడళ్ల వరకు 5కే రన్ నిర్వహించారు. తిమ్మాపూర్ మండలకేంద్రంలో ఉదయం ఎల్‌ఎండీ పోలీస్‌స్టేషన్ ఎదుట జెండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. దాదాపు 100 మంది ప్లకార్డులతో అల్గునూర్ వరకు ర్యాలీతీశారు. ఓటుహక్కు వినియోగం, ఆవశ్యకత, ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాలతో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కనుకయ్య తెలిపారు. ఈ అక్టోబర్ 31 నాటికి 18ఏళ్లు నిండిన వారు ముందస్తుగా ఓటుహక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటుహక్కును వినియోగించుకోవాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏసీపీ జీవన్‌రెడ్డి, సీఐ రమేశ్, కమిషనర్ సమ్మయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్దన్, మున్సిపల్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, పోలీసు అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తహసీల్దార్ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో 5కే రన్‌ను ప్రారంభిస్తున్న అధికారులు



చొప్పదండి: 5కే రన్ పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



5కే రన్‌లో పాల్గొన్న తహసీల్దార్ తదితరులు

అంబరాన్నంటిన బీఆర్‌ఎస్ సంబరాలు



హుజూరాబాద్‌లో సంబరాలు



చొప్పదండి: టపాసులు పేలుస్తున్న నాయకులు



మానకొండూరులో నాయకుల సంబరాలు

హుజూరాబాద్/మానకొండూర్/చొప్పదండి/వీణవంక/జమ్మికుంట/తిమ్మాపూర్: హుజూరాబాద్, మానకొండూరు,చొప్పదండి నియోజకవర్గాల్లో సోమవారం సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలను నియోజకవర్గ ప్రధాన అభ్యర్థులుగా పార్టీ ముఖ్యనేతలకు టికెట్ కేటాయించడంతో పార్టీశ్రేణులు, కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ చేసి స్వీట్లుపంచిపెట్టారు. టపాసులు కాల్చి తమ పార్టీ కార్యకర్తను భారీమెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డికి టికెట్ కేటాయించడంపై హర్షిస్తూ హుజూరాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ సమీపంలో, వీణవంక మండలంలోని వల్బాపూర్, వీణవంక, బేతిగల్ గ్రామాల్లో జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. బీఆర్‌ఎస్ తరుపున కౌశిక్‌రెడ్డి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మానకొండూర్‌లో రసమయి బాలకిషన్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు మండలకేంద్రంలో తిమ్మాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు, రసమయి అభిమానులు వంతడుపుల సంపత్, పారునంది జలపతి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ పోలీస్‌స్టేషన్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి, మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు టికెట్ కేటాయించినందుకు నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. మూడోసారి ముచ్చటగా రసమయిని భారీ మెజార్టీతో కార్యకర్తలు సమష్టి కృషితో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుంకె రవిశంకర్‌ను ప్రకటించడంతో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని మార్కెట్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు.

వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి: నియోజకవర్గ కేంద్రంలో మంజూరైన వందపడకల ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో నిర్మించి మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. చొప్పదండి మండలం భూపాలపట్నం శివారులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని సోమవారం పరిశీ లించారు. జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల భవనాలకు వెళ్లడంతో శిథిలావస్థకుచేరిన జూనియర్ కళాశాల భవనాలను కూల్చివేసి సుమారు మూడెకరాలకు పైగా స్థలంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లోగా టెండర్లు పూర్తిచేసి శంకుస్థాపన చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేనంబర్ 341లోని మూడున్నర ఎకరాల భూమి ని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలని కోరారు ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయం వద్దనున్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్‌గా చేసేందుకు రూ.37.50 కోట్లు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మంజూరయ్యాయన్నారు.

పనులు చేస్తలేరు సారు..

'సారు సెంట్రల్‌లైటింగ్ పనులు ఊరికి ఆ చివరి నుంచి ఈ చివరి దాక మొదులుపెట్టిండ్రు, మా చౌరస్తాలకు వచ్చినంక కొద్దిగ తప్పి వదిలేసిండ్రు, వర్షాలు పడితే ఇబ్బంది అవుతుందని అంబేడ్కర్ చౌరస్తాలో నిలిచిన సెంట్రల్ లైటింగ్ పనులు మొదలుపెట్టాలని కోరుతూ అంబేడ్కర్ చౌరస్తాలోని గృహ యజమానులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మొరపెట్టుకున్నారు. పట్టణంలో పర్యటించిన రవిశంకర్ అంబేడ్కర్ చౌరస్తాలోకి రాగానే బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అధికారులతో మాట్లాడతానని ఆయన చెప్పి వెళ్లిపోయారు.

ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లికి చెందిన రెడ్డిసంఘం, ముదిరాజ్ సంఘం, రజక సంఘం, మహిళా సంఘం భవనాలకు రూ.4 లక్షల చొప్పున, సీసీరోడ్డు నిర్మాణానికి రూ.4 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను గ్రామస్తులకు అందించారు.

నిధులు మంజూరు

రామడుగు: మండలంలోని వెదిర శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి టీటీడీ నిధుల నుంచి రూ. 10లక్షలు మంజూరుచేశారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు, టీటీ డీ పాలకవర్గానికి, ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ రాజేందర్ రావు, కమిటీ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కర్ణాటక ఎమ్మెల్యే బసవరాజ్ ముత్తిముద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బసవరాజ్ ముత్తిముద్

గంగాధర: కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా కృషిచేయాలని కర్ణాటక రాష్ట్రంలోని కలంబర్గీ రూరల్ ఎమ్మెల్యే బసవరాజ్ ముత్తిముద్ పిలుపునిచ్చారు. బీజేపీ ప్రవాస్‌యోజన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని గంగాధర మండలంలో సోమవారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో నిర్వహిస్తున్న అభివృద్ధితో పాటు పార్టీ అభ్యర్థుల గెలుపులో కార్యకర్తల పాత్రపై చర్చించారు. తెలంగాణలో కుటుంబపాలన అంతంతో పాటు, పాలకుల అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు కోల అశోక్, మేకల ప్రభాకర్ యాదవ్, వైద రామానుజం, పెరుక శ్రావణ్‌కుమార్ బత్తుల లక్ష్మీనారాయణ, ఎడవెల్లి శశిధర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న అధ్యాపకుడు శ్రీనివాస్‌రెడ్డి

జమ్మికుంట: ప్రభుత్వడిగ్రీ కళాశాలలో వైజ్ఞానికస్పృహ దినోత్సవం సందర్భంగా సైన్స్, మూఢనమ్మకాలు అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విజ్ఞానానికి, మూఢనమ్మకాలకు మధ్య బేధంను మూఢనమ్మకాలతో కలిగే అనర్థాలను వివరించా రు విశ్వాసాలు, అంధవిశ్వాసాలకు మధ్య భేదాన్ని, శాస్త్రీయ పద్ధతిలో హేతుబద్ధంగా ఏలా తెల్చుకోవాలి అనే అంశంపై విద్యార్థుల సందేహలను నివృత్తిచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ సువర్ణ, స్వరూపరాణి, సుష్మ, రామ్మోహన్‌రావు, ఈశ్వరయ్య, మహేందర్‌రావు, బీమారావు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, ప్రకాశ్, ప్రశాంత్, అరుణ్ బీఏ, బికాం, బీఎస్సీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి

- అసోం, కమల్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దిగంత కవిత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శంకరపట్నం: రాబోయే ఎన్నికల్లో బీజేపీని అధికమెజార్టీతో గెలిపించాలని అసోం రాష్ట్రానికి చెంది న కమల్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దిగంత కవిత కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సోమవారం మండలంలోని లింగాపూర్‌లో ప్రభాస్‌యోజన కార్యక్రమాన్ని ఏనుగుల అనిల్ అధ్యక్షతన నిర్వహించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు సమష్టిగా కృషిచేసి బీజేపీని గెలిపించాలని కోరారు. అనంతరం కమిటీ సభ్యులతో శక్తికేంద్ర ఇన్‌చార్జులతో, బూత్‌కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సహపంక్తి భోజనం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న నేషనల్‌హైవే పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లాపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, మానకొండూర్ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, సొల్లు అజయ్‌వర్మ, నాయకులు నరేందర్, శ్రీనివాస్, గొరవేని శ్రీనివాస్, సారయ్య, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ అధికారులతో రైతుల వాగ్వాదం

- వ్యాపారుల కోసం సాగు భూమిలో నుంచి రోడ్డు వేశారని ఆరోపణ



అధికారులతో గొడవ పడుతున్న రైతులు

జమ్మికుంట: సాగుభూమిలో నుంచి రోడ్డు వేయడం వివాదాస్పదమైంది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి డీబీఎం–16లోని ఉపకాల్వ 8ఎల్ పక్కనున్న తనభూమిలో నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం రోడ్డు వేశారని రైతు మేడిపల్లి రాజమల్లు ఆరోపించాడు. సోమవారం ఎస్సారెస్పీ డీఈ రామ్, ఏఈ నవీన్‌లు అక్కడికి రాగా రాజమల్లుకు తోటిరైతులు మద్దతుగా నిలిచి, అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఉప కాలువ మొదటి నుంచి చివరి వరకు కిలో మీటర్ పొడవునా ఎస్సారెస్పీ భూమికి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గతంలో కాల్వ పక్కనున్న దారి కబ్జాకు గురవుతోందని, కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయిందని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం సెలవు రోజుల్లో వచ్చి, హద్దులు నిర్ణయించారని, సదరు వ్యాపారులు పొలం ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎస్సారెస్పీ భూమికి హద్దులు నిర్ణయించాలన్నారు. దీంతో అధికారులు వెనుదిరిగారు.

గమ్యం యాప్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డిపో అధికారులు

హుజూరాబాద్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం టీఎస్ ఆర్టీసీ ప్రవేశపెట్టిన గమ్యం యాప్‌పై డిపో మేనేజర్ అర్పిత, డిపో అధికారులు ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ఈ యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ఏ బస్సు ఎక్కడ ఉంది.. గమ్యస్థానాల మధ్య ఎన్ని బస్సులు అందుబాటులో ఉన్నాయో తెలుస్తుందని, ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

వాహనాల తనిఖీ...

హుజూరాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఆర్టీసీ, ఆర్టీవో అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవీఐ సిరాజ్ ఉర్ రహమాన్ మాట్లాడుతూ.. నిబంధనలకు లోబడి వాహనాలు నడిపితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనపత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ అర్పిత, ఆర్టీసీ అధికారులు మురళీ ఉన్నారు.

ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకుల ధర్నా



ఇల్లందకుంట: మండలకేంద్రంలోని ప్రధానరహదారిపై మురుగునీరు చేరడంతో రోడ్డు గుంతలమయం కావడాన్ని నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు వంగరామకృష్ణ మాట్లాడుతూ.. రోడ్డుకు ఇరువైపులా డ్రైయినేజీలను నిర్మించకపోవడంతో ప్రధాన రహదారిపై ఇళ్లలోనుంచి వచ్చే మురుగు నీరు చేరడంతో రోడ్డు గుంతలమయమైందన్నారు. కనీస వసతులు కల్పించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని, ఈ రోడ్లపై ప్రజలు నరకం చూస్తున్నారన్నారు. ఈక్రమంలో పోలీసులు ధర్నా చేస్తున్న ప్రాంతానికి వెళ్లి అధికారులతో మాట్లాడి ధర్నా విరమింపజేశారు. నాయకులు కల్లెం తిరుపతిరెడ్డి, రమేశ్‌గౌడ్, వీరారెడ్డి, ఐలయ్య, జలెందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, సాయిరాం, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.